www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 129 | శుక్రవారం | 07, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ముసాయిదా

# చట్టానికి కేబినెట్ ఆమోదం

- 2017లో అసెంబ్లీ ఆమోదించిన రిజర్వేషన్ల పాత బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయం
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ బోర్డు
- మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్‌లో ఆతిథ్యం
- సచివాలయంలో కేబినెట్ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు సంబంధించి జరిపిన కుల సర్వే బలహీన వర్గాల మేదావులు ,కుల సంఘాల నేతల సమావేశం సంప్రదింపుల తరువాత మిస్ అయిన వారికి మరోసారి అవకాశం ఇవ్వడం జరిగింది. రాబోయే శాసనసభ సమావేశాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలనే ముసాయిదా చట్టానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

రాజకీయ, విద్య ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఉండాలని వేరు వేరు బిల్లులు పెట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో 2017 లో 37 శాతానికి తీసుకున్న నిర్ణయం బిల్లు వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. బలహీన వర్గాలకు సంబంధించి ప్రభుత్వం చెప్పినట్టు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 4 2024 న ఆమోదించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పటి నుండి ఫిబ్రవరి 4 2025 వరకు చట్టని తీసుకొచ్చి నిర్ణయం నుండి నివేదిక వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది.అందరూ సహకరించాలి.

### క్యాబినెట్ నిర్ణయాలు ఇవే

- ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్సీ కులాల వర్గీకరణ పై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ మార్చి 2 వ తేదీన తమ రెండో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఫిబ్రవరి 3వ తేదీన కమిషన్ ఇచ్చిన మొదటి నివేదికలో చేసిన సిఫారసులను ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా యధాతధంగా ధ్రువీకరించింది.
- వివిధ వర్గాల నుంచి వచ్చిన 71 విజ్ఞప్తులను రెండో విడతలో కమిషన్ పరిశీలించింది. కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలపై కేబినెట్‌లో

మిగతా 2లో..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన

# ఏడీఈ శ్యాంప్రసాద్

- ఏసీబీ వలలో చౌటుప్పల్ విద్యుత్ ఏడీ శ్యాం ప్రసాద్
- రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- చౌటుప్పల్ ఏడి కార్యాలయంలో, హైదరాబాద్ కొత్తపేటలోని నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు



**చౌటుప్పల్, మార్చి 06(వార్త వేదిక సూర్య):** పరిశ్రమలో సోలార్ విద్యుత్తు ప్లాంటుకు మీటరు అమర్చేందుకు రూ. 70వేలు లంచం తీసుకుంటున్న విద్యుత్తు అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు గురువారం వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ విద్యుత్ కార్యాలయంలో ఆపరేషన్ ఏడీఈ గా పనిచేస్తున్న గాజుల శ్యాం ప్రసాద్ తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని అక్రిట్ పరిశ్రమ యాజమాన్యం తమ పరిశ్రమలో సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు ఓ సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించారు. ఈ సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసిన సదరు కాంట్రాక్ట్ సంస్థ సోలార్ నుండి ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును పరిశ్రమలోని విద్యుత్ లైనుకు అనుసంధానం చేయడానికి కొత్త విద్యుత్తు మీటరు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులు పూర్తి చేస్తేనే సదరు కాంట్రాక్టర్ కు అక్రిట్ పరిశ్రమ యాజమాన్యం బిల్లులు విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో కాంట్రాక్టర్ విద్యుత్ ఏడీ శ్యాం ప్రసాద్ కు విషయం తెలుపగా ఆయన తన పరిధిలో లేకున్నా డీఈ తో మాట్లాడి పనులు చేయిస్తానని

మిగతా 2లో..

## 'మైనింగ్'లో అధికారుల నుంచి కార్మికుల వరకు

# 100 శాతం మహిళలే ఉండేలా చర్యలు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 06(వార్త వేదిక సూర్య):** దేశ మైనింగ్ రంగ భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న నారీమణుల మధ్య ఈ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మైనింగ్ రంగం మాత్రమే కాకుండా మీ శక్తియుక్తులతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని చెప్పేందుకు గర్వ పడుతున్నాను. 2047లో వికసిత భారత్ కలను నెరవేర్చేందుకు బాటలు వేస్తూ ఈ దేశ ఆడబిడ్డలు చరిత్ర సృష్టిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గనుల రంగంలో మహిళల భాగస్వామ్యం, వివిధ రంగాల్లో మహిళల పాత్ర పై ఇక్కడ జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఎక్కడైతే స్త్రీని పూజిస్తారో.. అక్కడ దేవతలు కొలువై ఉంటారని మనకు శాస్త్రాలు, పురాణాలు చెబుతున్నాయి. అందుకే మైనింగ్ రంగం మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో వారి ఆత్మవిశ్వాసం దేశం ముందడుగు వేసేందుకు దోహదపడుతోందని కిషన్ రెడ్డి అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. నేను హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడు జైసల్మేర్ సరిహద్దులో 50 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన యువతులు గన్ పట్టుకుని పహారా కాస్తుండటం చాలా గర్వంగా అనిపించింది. కశ్మీర్‌లో కూడా మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా బీఎస్ఎఫ్‌కు చెందిన మహిళా బలగాలు ఎంతో నిష్ఠతో డ్యూటీ చేస్తున్నారు. భారతదేశ మహిళలు దుర్గా మాతలుగా మారి దేశాన్ని రక్షించారు. లక్ష్మీ మాతలుగా మారి ఆర్థిక వ్యవస్థను కాపాడారు. సరస్వతీ మాతగా మారి దేశానికి జ్ఞానాన్నిఅందజేశారు. దేశ తొలి మహిళా తత్వవేత్త మైత్రేయి. ఆమె తెలివితేటలు, జ్ఞానం చూసి అందరూ అబ్బురపడేవారు. రాజ్యాన్ని కాపాడుకునేందుకు ధీర వనిత రాణి రుద్రమా దేవి ధైర్యంగా యుద్ధం చేశారు. అలాగే ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూసిన ఘనత ఆమెది. ఇలాగే శక్తి స్వరూపులైన మహిళలు..

మిగతా 2లో..



## తెలంగాణలో ఒంటిపూట బడులు

**హైదరాబాద్, మార్చి 06(వార్త వేదిక సూర్య):** రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు నిర్వహించనున్నారు. ఉదయం 8 గం. నుంచి మధ్యాహ్నం 12:30 గం. వరకు తరగతులు జరగనున్నాయి. 10వ తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం తరగతులు నిర్వహించనున్నారు.



## శ్రీపాల్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రీపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపునకు

# మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలి

- లేదంటే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయి
- ఇది గంభీరమైన అంశం... ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేయాలి
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఓడించాయి
- పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు
- బీసీల ఓటమికి కలిసి పనిచేసిన ఆ రెండు జాతీయ పార్టీలు



**హైదరాబాద్,మార్చి 06(వార్త వేదిక సూర్య):**

రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు పెంపునకు మూడు వేర్వేరు బిల్లులనుఅసెంబ్లీలో ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను పెంచడానికి మూడు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టాల్సిందేనని, లేదంటే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని ప్రభుత్వానికి సూచన చేశారు. ఇది గంభీరమైన అంశమని, కాబట్టి ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి అడుగులు వేయాలని స్పష్టం చేశారు.

గురువారం తన నివాసంలో మీడియాలో మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ అంశం కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉంటుందని, కేవలం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశం మాత్రమే రాష్ట్ర జాబితాలో ఉంటుందని గుర్తు చేశారు. అయితే, ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా, ఉద్యోగ రంగాలను, రాష్ట్ర జాబితాలో ఉండే స్థానిక సంస్థల వేర్వేరుగా చేసి రిజర్వేషన్లను కల్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర జాబితాలో ఉన్న కారణంగా పట్టణ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి కేసీఆర్ రాష్ట్రస్థాయిలోనే చట్టం తెచ్చి సాధ్యం చేశారని గుర్తు చేశారు.

రాష్ట్రస్థాయిలో చట్టం ద్వారా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అవకాశం ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా అడుగులు వేస్తోందని ధ్వజమెత్తారు. మూడు ఒకే బిల్లులో పెట్టి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పెంచకుండా కుట్ర చేస్తుందని ఆరోపించారు. మూడు అంశాలను ఒకే బిల్లులో పెడితే న్యాయవివాదం తలెత్తుతుందని, జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు సంబంధించిన అంశం కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, ఇది గంభీరమైన అంశం కాబట్టి ప్రభుత్వం తీవ్రంగా

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి గారూ.. మీరు చేస్తున్నది తెలంగాణ ఫాలింగ్

- మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** మీరు, మీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ఇది మరో నిదర్శనం. గత ఆరేళ్లలో ఫిబ్రవరి నెల GST కలెక్షన్ వృద్ధి రేటు (2021 కరోనా సంవత్సరం మినహా) ఎప్పుడూ 6% కంటే ఎక్కువే నమోదు అయింది.

కానీ రేవంత్ రెడ్డిపాలన కరోనా సమయాన్ని తలపిస్తూ 1% మాత్రమే నమోదు చేసింది. కాంగ్రెస్ పాలనలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తికి అద్దం పడుతున్నది.

హైడ్రా, మూసీ వంటి తలా తోక లేని నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్ల ఆగష్టు 2024 తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గణీయంగా తగ్గింది.

2024 ఏప్రిల్ - నవంబర్ మరియు 2023 ఎప్రిల్ - నవంబర్ మధ్య కాలంలో వాహన విక్రయాలు పోల్చితే -0.8% నమోదు అయ్యినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

GST ఆదాయంలో తక్కువ వృద్ధి రేటు, రిజిస్ట్రేషన్ల మరియు వెహికిల్ టాక్స్ లో నెగెటివ్ వృద్ధి రేటు రేవంత్ రెడ్డి పాలన వైఫల్యాన్ని ఎండ గడుతున్నాయి. ఇప్పటికైనా ప్రజలకు క్షమాపణలు చెప్పి - పాలన పై శ్రద్ధ వహించాలని డిమాండ్ చేస్తున్నాం.



## మొదటి ప్రాధాన్యత మునుగోడు

# నియోజకవర్గ అభివృద్ధి..

- వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్య రావద్దు
- పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలి
- చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి పనులపై అధికారులతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమీక్ష

**మునుగోడు, మార్చి 06(వార్త వేదిక సూర్య):** పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై హైదరాబాదులో రెండు మున్సిపాలిటీల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు... ఇప్పటివరకు

మిగతా 2లో..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన
# ఏడీఈ శ్యాంప్రసాద్

(మొదటి పేజీ తరువాయి)

సదరు కాంట్రాక్టర్ వద్ద రూ. 70 వేలు లంచం డిమాండ్ చేశారు. ఇదే విషయమై గురువారం చౌటుప్పల్ లో ఓ రహస్య ప్రదేశంలో కాంట్రాక్టర్ నుంచి రూ. 70 వేలను తీసుకుంటుండగా ముందస్తు సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి ఏడీ శ్యాంప్రసాద్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏడీ శ్యాం ప్రసాద్ నుండి లంచం డబ్బులు స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు అతన్ని విచారించి హైదరాబాద్ నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్, ఇన్స్పెక్టర్లు రామారావు, వెంకట్రావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ కొత్తపేటలో ఉన్న ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## మొదటి ప్రాధాన్యత మునుగోడు
# నియోజకవర్గ అభివృద్ధి..

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగా నిర్మించిన ట్యాంకులు, పైపులైన్లు వాటి కనెక్టివిటీ, త్రాగునీటి వనరుల లభ్యతపై కులంకశంగా చర్చించారు...
2035 వరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ జనాభా రెండు లక్షలకు పైగా



పెరుగుతుందని పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు జరగాలన్నారు... చౌటుప్పల్ పట్టణంలోని రోడ్లన్నీ వెడల్పు చేయాలని 100 ఫీట్ల వెడల్పు, 80 ఫీట్ల వెడల్పు, 50 ఫీట్ల వెడల్పులలో రోడ్లు ఉండేలా ప్రణాళికలు జరగాలన్నారు... చిన్న కొండూరు రోడ్డు ను 80 ఫీట్ల వెడల్పు, తంగడపల్లి వలిగొండ రోడ్లను 100 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేసుకోవాలన్నారు... సర్వీస్ రోడ్ల వెడల్పు శాస్త్రీయంగా జరగలన్నారు.. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు అలుగు ద్వారా వచ్చే నీటిని సర్వీస్ రోడ్ కింది నుండి బయటకు వెళ్లేలా ప్రణాళిక లు రూపొందించాలన్నారు..

రెండు మున్సిపాలిటీలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ భవనాలను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను గుర్తించాలన్నారు. చండూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న డ్రైనేజీ పనులు, తాగునీటి పైపులైన్ల పనుల అభివృద్ధి పై ఆరా తీశారు.. ప్రతి పట్టణంలో డ్రైనేజ్ చివర తప్పనిసరిగా ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్‌డిపి) నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

అభివృద్ధి పనుల ప్రణాళికలు మీరు రూపొందించండి.. వాటికి కావలసిన నిధుల సమీకరణ నేను చూసుకుంటానని అధికారులకు తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీల అధికారులు పాల్గొన్నారు..

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ముసాయిదా
# చట్టానికి కేబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చర్చ జరిగింది.

- బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచే ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేలా ఒక బిల్లు ముసాయిదా.
- విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండో బిల్లు ముసాయిదా తయారు చేసిన అధికారులు.
- వేర్వేరుగా ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసింది.
- 2017లో అసెంబ్లీ ఆమోదించిన రిజర్వేషన్ల పాత బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయం.
- ఫ్యూచర్ సిటీ డెవెలప్‌మెంట్ అథారిటీ (FCDA) ఏర్పాటుకు నిర్ణయం. 7 మండలాలు, 56 గ్రామాలతో ఎఫ్ సీడీఏ ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం నాగార్జునసాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యన ఉన్న దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ ని అభివృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం. 36 గ్రామాలను HMDA పరిధి నుంచి తొలగించి FCDAకు అప్పగిస్తారు.
- HMDA పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలనే ప్రతిపాదన ను కేబినెట్ ఆమోదించింది. మొత్తం 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 గ్రామాలతో HMDA పరిధి పెరగనుంది. ఈ విస్తరణతో కొత్తగా 332 రెవెన్యూ గ్రామాలు HMDA పరిధిలో కలుస్తాయి.
- టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం. అందుకు వీలుగా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ -1987 కు సవరణలు.
- మే నెలలో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ లో ఆతిథ్యం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు 140 దేశాలు పాలుపంచుకునే ఈ వేడుకలను తెలంగాణ కు ప్రపంచంలో పేరు తెచ్చేలా నిర్వహించాలని నిర్ణయం.
- 10954 గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి ఆమోదం తెలిపిన మంత్రి వర్గం. ఒక్కో రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో నియమించాలని నిర్ణయం. గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పని చేసిన వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం.

## ‘మైనింగ్’లో అధికారుల నుంచి కార్మికుల వరకు
# 100 శాతం మహిళలే ఉండేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి..

మన దేశ చరిత్రను పునఃలిఖించాల్సిన అవసరం ఉంది.

అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు జరుపుకొంటున్నాం. అహల్యాబాయి మంచి పరిపాలనతో పాటు దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని కాపాడటంతో కీలక పాత్ర పోషించారు. భారత్‌లో మహిళల సాధికారత మన సంస్కృతిలో భాగమనే చెప్పొచ్చు. 2047 నాటికి వికసిత భారత్ దిశగా దూసుకుపోతోంది. ఇందులో మహిళల పాత్ర 50 శాతం ఉన్నప్పుడే అసలైన అభివృద్ధి జరుగుతుంది.

అందుకే నైతికంగానే కాదు.. మన ఆలోచనల్లో కూడా మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ అభివృద్ధిలో మహిళలను లబ్ధిదారులను చేయడం కాదు.. ఈ ప్రయాణంలో మహిళలను భాగస్వామ్యం




చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారు.

సమాజంలోని ప్రతి అడుగులో మహిళల శక్తిని గుర్తింపు నివ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. మహిళల గౌరవాన్ని మరింత పెంచేందుకు స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా మోదీ 11 కోట్ల టాయిలెట్లు నిర్మింపజేశారు.

బేటీ బచావో.. బేటీ పఢావో గురించి మాట్లాడితే ఒకప్పుడు నవ్వేవారు. కానీ ఇప్పుడు ఏటికేటికీ లింగ నిష్పత్తి చూసిన తర్వాత ప్రజలు మోదీ ఆలోచనల గురించి అర్థం చేసుకుంటున్నారు. అలాగే బాలికల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన సుకన్యా సమృద్ధి యోజన గురించి కూడా అర్థం కాకపోయేది. కానీ ఇప్పుడు ఖాతాలు భారీగా పెరిగిపోయాయి. మెటర్నిటీ లీవ్స్ కూడా 12 వారాల నుంచి 26 వారాల వరకు పెంచాం. ఇలాంటి ఎన్నో గొప్ప నిర్ణయాల కారణంగా చాలా మార్పులు వచ్చాయి. ఉన్నత విద్యలో మహిళల అడ్మిషన్లు 28 శాతంపైగా పెరిగాయి. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడిసిన్(సిస్టం)లో మహిళల అడ్మిషన్ 43 శాతం మేర పెరిగింది.

జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగు నీరందించాం. దీంతో సోదరీమణులందరికీ నీళ్లు తెచ్చుకునే కష్టం తప్పింది. ఉజ్వల యోజన ద్వారా 10 కోట్ల మంది మహిళా మణులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించాం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు నిర్మించి, వాటికి మహిళలను యజమానులను చేశాం. దీంతో వారిలో ఆర్థిక భద్రత కూడా లభించింది. గతేడాది నరేంద్రమోదీ నమో డ్రోన్ దీదీ అభియాన్ ను ప్రారంభించి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వెయ్యి డ్రోన్లను అందజేశారు. స్వయం సహాయక సంఘాలను గత పదేళ్లలో మరింత బలపరిచాం. ఈ గ్రుపులకు చెందిన మహిళల సాధికారత కోసం రూ. 20 కోట్ల మేర ఆర్థిక సాయం చేశాం.

ముద్ర యోజన ద్వారా మొత్తం రుణాల్లో 70 శాతం మహిళలకు అందజేశాం. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిది. నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా ఎందరో సోదరీమణులను ఎమ్మెల్యేలు, ఎంపీలు చేస్తున్నాం. రాష్ట్రపతి పదవిని కూడా మోదీ ఓ మహిళకు ఇచ్చారు. గత పదేళ్లలో దేశంలోని ప్రతి రంగం కూడా మహిళలకు అవకాశాలు ఇచ్చేందుకు ద్వారాలు తెరుచుకునే ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశంలోని ఎయిర్ ఫోర్స్ పైలట్స్ లో 15 శాతం మంది మహిళలే ఉన్నారు. ఈ విషయంలో ప్రపంచంలోని ఏ దేశం కూడా మనకు దగ్గర్లో కూడా లేదు. అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీలో కూడా ఇంతమంది మహిళలు లేరు.

ఈ సంఖ్యను 30 శాతానికి పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది.

మొదటి నుంచీ మహిళలు వ్యాపారాలు నడుపుతున్నారు. బ్యాంకులకు నేతృత్వం వహిస్తున్నారు. బోర్డు రూమ్స్ లో మార్పులు తీసుకొస్తున్నారు. ఇస్రో, మెడికల్ రీసెర్చ్, విద్య, ఇప్పుడు మైన్స్ రంగంలో కూడా మహిళా శక్తిని నిరూపించుకుంటున్నారు. మహిళలను మైనింగ్ రంగంలోకి సాదరంగా స్వాగతం పలుకుతున్నాం. అండర్ గ్రౌండ్ లో కూడా మహిళలు పనిచేసేందుకు వీలుగా అనుమతులు వచ్చాయి. మైనింగ్ రంగంలో, ప్రైవేటు రంగంలో మహిళల సంఖ్య పెరుగుతూ వస్తోంది. నైట్ షిఫ్టుల్లో కూడా మహిళలు పనిచేస్తుండటం పాజిటివ్ డెవలప్ మెంట్ అని చెప్పొచ్చు. సింగరేణిలో ప్రత్యేకంగా మహిళలతో పనిచేయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతో మహిళల భాగస్వామ్యం పెరుగుతుంది.

కోలిండియాలో జ్యోతి ఉమెన్ లీడర్ షిప్ కార్యక్రమం ద్వారా మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వడం చాలా సంతోషకరం. మైనింగ్ రంగంలో అధికారుల నుంచి కార్మికుల వరకు 100 శాతం మహిళలే ఉండేలా చర్యలు తీసుకోవాలని బొగ్గు, గనుల శాఖను, కోలిండియాను ఆదేశించాను. మహిళల భాగస్వామ్యం పెరిగితే ఉత్పత్తి సామర్థ్యం కూడా పెరుగుతుందనేది నా నమ్మకం.

మైనింగ్ రంగంలో పనిచేసే వారికి కోటి రూపాయల మేర హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాం. అలాగే మైనింగ్ రంగానికి మహిళా అంబాసిడర్ ను నియమించనున్నాం. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు మహిళలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగి భారతదేశాన్ని ప్రపంచపటంలో విశ్వగురువుగా నిలపాలని కోరుతున్నాను.

## బీసీ రిజర్వేషన్ల పెంపునకు
## మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచించి నడుచుకోవాలని సూచన చేశారు.

మరోవైపు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుటిల రాజకీయ క్రీడలో బీసీ బిడ్డలు బలవుతున్నారని ఎమ్మెల్సీ కవిత విరుచుకుపడ్డారు. కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఓడిపోయిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలు గెలిచాయి... ప్రజాస్వామ్యం ఓడిపోయిందని తెలిపారు. ఆ రెండు పార్టీలు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఓడించాయని స్పష్టం చేశారు.

“కాంగ్రెస్, బిజెపి పార్టీలు బీసీయేతర అభ్యర్థులను బరిలోకి దింపాయి. పార్టీల పరంగా, సిద్ధాంత పరంగా ఓట్లు చీలాయి. కాబట్టి పోటీలో ఉన్న బీసీ అభ్యర్థి గెలవలేదు. ఇద్దరు అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నప్పుడు బీసీలందరూ ఐక్యమవ్వాలన్న నినాదంతో ప్రసన్న హరికృష్ణకు చాలా ఓట్లు వచ్చాయి. కాబట్టి చట్టసభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు ఉండాలి. బీసీ రిజర్వేషన్లు ఉంటే ఆ స్థానంలో కచ్చితంగా అన్ని పార్టీలు బీసీకే టికెట్ ఇచ్చేవి.” అని వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కయ్యాయని బలంగా చెప్పడానికి కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికనే నిదర్శనమని తేల్చిచెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరు బీసీల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.

# కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఓడిపోయింది

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్:ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలు గెలిచాయి. ప్రజాస్వామ్యం ఓడిపోయింది. కాంగ్రెస్, బిజెపి పార్టీలో బీసీయేతర అభ్యర్థులను బరిలోకి దింపింది. పార్టీలపరంగా, సిద్ధాంత పరంగా ఓట్లు చీలాయి, కాబట్టి పోటీలో ఉన్న బీసీ అభ్యర్థి గెలవలేదు.

ఇద్దరు అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నప్పుడు బీసీ లందరూ కలవాలన్న నినాదంతో ప్రసన్న హరికృష్ణకు చాలా ఓట్లు వచ్చాయి. కాబట్టి చట్టసభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు ఉండాలి. బీసీ రిజర్వేషన్లు ఉంటే ఆ స్థానంలో కచ్చితంగా అన్ని పార్టీలు బీసీకే టికెట్ ఇచ్చేవి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లపై మూడు బిల్లులు పెట్టాలిద.

# ముప్పు ముంగిట శ్రీశైలం!

### స్పిల్‌వే దిగువన 120 మీటర్ల లోతైన గుంత..
### పునాదుల కిందకూ విస్తరించిందని అనుమానం
### ఏడాది కిందటే ఏపీకి ఎన్‌డీఎస్‌ఏ నివేదిక
### తాజాగా తెలంగాణ ఈఎన్‌సీ ఫిర్యాదుతో వెలుగులోకి..

హైదరాబాద్,మార్చి 06(వార్త వేదిక సూర్య):
శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదపు అంచున ఉందని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నిపుణుల కమిటీ ఏడాది క్రితమే తేల్చింది. జలాశయం కింద భూగర్భంలోని రాతిఫలకాల మధ్య బలహీన అతుకులున్నాయని, అనుబంధ జాయింట్ల మధ్య దూరం పెరిగితే డ్యామ్ పునాదులు రక్షణను కోల్పోయే ప్రమాదం ఉందని అంచనా వేసింది. డ్యామ్ దిగువన ఏర్పడిన భారీ గొయ్యి 120 మీటర్ల లోతు ఉందని, డ్యామ్ పునాదుల కన్నా కిందకు ఆ గుంత విస్తరించి ఉండే అవకాశం ఉందని పేర్కొంది. జలాశయం భద్రత దృష్ట్యా తక్షణమే తగిన అధ్యయనాలు చేసి, మరమ్మతులకు ఉపక్రమించాలని సిఫారసు చేసింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 7-9 మధ్య ఎన్‌డీఎసఏ సభ్యులు(విపత్తుల నిర్వహణ) వివేక్ త్రిపాఠి నేతృత్వంలో నిపుణుల కమిటీ శ్రీశైలం జలాశయాన్ని సందర్శించి.. అదే నెలలో నివేదికను సమర్పించింది. తాజాగా శ్రీశైలం డ్యామ్ ప్రమాదపు అంచున ఉన్నా ఏపీ పట్టించుకోవడం లేదంటూ తెలంగాణ ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ ఎన్‌డీఎసఏకు లేఖ రాయగా.. ఏడాది కిందట నిపుణుల బృందం ఇచ్చిన నివేదిక తాజాగా వెలుగులోకి వచ్చింది.

### ఇవీ సిఫారసులు..

- శ్రీశైలం జలాశయం దిగువన డైక్/కాఫర్ డ్యామ్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి.
- భారీ గొయ్యికి రెండు వైపులా రాతిఫలకాలకు బోల్టులు అమర్చి కాంక్రీట్‌తో రీఎన్‌ఫోర్స్ చేయాలి.



- గొయ్యి పరిమాణం మరింత పెరగకుండా జలాశయం గేట్ల నిర్వహణలో మార్పులు చేయాలి.
- జలాశయం పునాదుల వరకు గుంత విస్తరించిందా? లేదా? అని డ్రిల్లింగ్ ద్వారా నిర్ధారించాలి.
- ఎగువన ఎడమగట్టుకు రక్షణగా నిర్మించిన గోడ, పియర్, స్పిల్‌వే ఎగువ భాగానికి మరమ్మతు చేపట్టాలి.
- 17/18 బ్లాకులకు రెండో చోట్ల అడ్డంగా వచ్చిన పగుళ్లకు మరమ్మతు చేయాలి.



- డ్యామ్ దిగువన 4, 9, 10 నంబర్ల గేట్ల వద్ద ఏర్పడిన గుంతల లోతును అధ్యయనం చేసి, దాని ఆధారంగా మరమ్మతులను నిర్వహించాలి.
- 16, 17వ బ్లాకుల వద్ద ఏర్పాటు చేసిన రివర్ స్లూయిసల నుంచి లీకేజీని అరికట్టడానికి అత్యంత ప్రా? దాన్యతతో మరమ్మతులు చేయాలి.
- డ్యామ్ ఫౌండేషన్ గ్యాలరీలో ఆందోళనకర రీతిలో సీపేజీ జరుగుతోంది. డ్యామ్ బ్లాకులను 4-5 భాగాలుగా విభజించి సీపేజీని అంచనా వేయాలి. సీపేజీ అధికంగా ఉన్న బ్లాకులకి కర్టెన్ గ్రౌటింగ్ చేయాలి.
- డ్రెయిన్ రంధ్రాల నుంచి పూడిక తొలగించి సీపేజీ నీళ్లు బయటకి వెళ్లే ఏర్పాట్లు చేయాలి. పూడిక తొలగింపు సాధ్యం కాని పక్షంలో అత్యంత జాగ్రత్తగా కొత్త రంధ్రాలు వేయాలి. భూకంపాల ముప్పు, ప్రాజెక్టుకు వచ్చే వరదపై మళ్లీ అధ్యయనాలు చేపట్టాలి.

### మే చివరికి మరమ్మతులు పూర్తవ్వాలి
### ఏపీ సర్కార్‌కు డెడ్‌లైన్ విధించిన ఎన్‌డీఎస్‌ఏ

శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతు పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) చైర్మన్ అనిల్ జైన్ ఆదేశించారు. స్పిల్‌వేకు దిగువన ఏర్పడిన భారీ గొయ్యితో డ్యామ్ భద్రతకే పెను ప్రమాదం పొంచి ఉందంటూ ఏడాది కిందటే నిపుణుల బృందం నివేదిక ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. 120 మీటర్ల లోతైన భారీ గొయ్యిని తక్షణమే పూడ్చాలని సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతు పనులు, ప్లంజ్‌పూల్‌తో పొంచి ఉన్న ప్రమాదంపై తెలంగాణ ఈఎన్‌సీ(జనరల్) అనిల్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ నుంచి ఎన్‌డీఎసఏ చైర్మన్ అనిల్‌జైన్ వర్చువల్ విధానంలో గురువారం సమీక్ష జరిపారు. ఇందులో ఏపీ నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, శ్రీశైలం చీఫ్ ఇంజనీర్ కబీర్‌బాషా, ఎస్‌ఈ మోహన్, తెలంగాణ ఈఎన్‌సీ అనిల్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు ఎవరి పరిధిలో ఉందని అనిల్‌జైన్ ప్రశ్నించగా.. ఇప్పటిదాకా స్పష్టత లేదని, నిర్వహణను మాత్రం తామే చూస్తున్నామని ఏపీ బదులిచ్చింది.

నిర్వహణ చూసే వారే యజమానులని పేర్కొన్న అనిల్‌జైన్.. శ్రీశైలం ప్రాజెక్టు యజమానిగా శ్రీశైలం సీఈ, నాగార్జునసాగర్ యజమానిగా నల్లగొండ సీఈ ఉంటారని స్పష్టం చేశారు. ఆయా రిజర్వాయర్లను రక్షించుకోవడం, మరమ్మతులు చేయించడం ఓనర్ల బాధ్యత అని, విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2009లో వచ్చిన వరదలతో రిజర్వాయర్ దిగువ భాగంలో భారీ గుంత ఏర్పడిందని, ప్రెజర్ సెల్స్ పనిచేయడం లేదని, డ్రెయినేజీ రంధ్రాలు మూసుకుపోయాయని తెలంగాణ ఈఎన్‌సీ అనిల్‌కుమార్ గుర్తు చేశారు. ప్లంజ్ పూల్‌ను వెంటనే కాంక్రీట్ దిమ్మెలతో నింపాలని కోరారు. అయితే, ఎన్‌డీఎసఏ నివేదిక ప్రకారం అధ్యయనం చేసి, సిఫారసు చేయడానికి వీలుగా కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రానికి(సీడబ్ల్యూపీఆర్‌ఎసకు) బాధ్యతలు అప్పగించామని ఏపీ వివరణ ఇచ్చింది. వానాకాలంలోపు పూర్తి చేసేందుకు వీలుగా ఇప్పటి నుంచే మరమ్మతులు ప్రారంభించాలని, మే ఆఖరులోగా పూర్తి చేయాలని అనిల్‌జైన్ సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. జరిగే నష్టానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

కాగా, ప్రాజెక్టు వద్ద ప్లంజ్‌పూల్‌ను పూడ్చేందుకు శుక్రవారం నుంచే రంగంలోకి దిగాలని ఏపీ జలవనరుల శాఖ నిర్ణయించింది. గొయ్యి పూడ్చివేతకు వినియోగించిన టెక్నాలజీపై మేధోమధనం చేపట్టనున్నట్లు తెలిసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

## ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల డీన్ ఎం వి రామారావు

**మొయినాబాద్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల డీన్ఎం వి రామారావు ఇటీవలే దొంతనపల్లిలో 9వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూలో గల ఎన్టీఆర్ విద్యాసంస్థలు గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ బ్రౌన్ మెడల్ సాధించిన విద్యార్థి విద్యార్థులకు పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో వారిని అభినందించి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కళాశాల పాఠశాల డీన్ ఎమ్ వి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు విద్యార్థులు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు దృఢంగా ఉంటారని వెల్లడించారు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు అన్ని రంగాలలో చదువుతోపాటు క్రీడల్లో సైతం ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు మెడల్స్ సాధించిన విద్యార్థులు జోషిని పెర్ల్ దేదీప్య ప్రపోల్ ప్రజ్వల్ శివాని ఆశ్రిత రోహన్ వీర విక్రమ్‌లను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ ఎస్ జె రెడ్డి వైస్ ప్రిన్సిపల్ నరసింహ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ తరపున ప్రజాభిప్రాయ సేకరణ

**గండిపేట్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే అజెండాగా పనిచేస్తుందని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు.

గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వర్క్ కార్యక్రమాన్ని సాయి గౌతమ్ నగర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ముష్కిం చెరువు కారణంగా దోమల విడత తీవ్రమైందని అన్నారు. స్థానికంగా ఆడగోలుగా బోర్లు వేయడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. విద్యుత్ కోతలు షరా మామూలు అయ్యాయన్నారు. వీధి కుక్కలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. డ్రైనేజీ సమస్య సైతం తీవ్రంగా ప్రజలు తమ దృష్టికి తెచ్చారన్నారు. ఈ మేరకు అధికా రులు చర్యలు తీసుకొని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ



నాయకులు జి నరేందర్, ఎస్ శ్రీకాంత్, ఉపేందర్ నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, భానుచందర్, కె ప్రవీణ్, బొడ్డు శ్రీధర్,



సుమనళిని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో బిజెపి కార్యకర్తల విజయోత్సవ సంబరాలు

## తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా భారతీయ జనతా పార్టీ : బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

**పెద్ద శంకరంపేట్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ తెలిపారు. అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యంలో గురువారం పెద్ద శంకరంపేట కేంద్రం లో అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసించాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.. నేడు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆయన పేరు ప్రతి ఓటర్ నోట్లో వినిపిస్తుందన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్ .. బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. కొత్తపేట శ్రీశైలం.. మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## బిజెంసి ఏడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌ను

# సన్మానించిన తిరుమల గార్డెన్ వాసులు

**గండిపేట్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఏడవ డివిజన్ ఆదర్శంగా రూపుదిద్దుకునేలా శతవిధాల కృషి చేశానని మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.

గురువారం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ తిరుమల గార్డెన్ కాలనీవాసులు మాజీ కార్పొ రేటర్ చేసిన అభివృద్ధిని గుర్తుచేసుకొని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏడవ డివిజన్లో కోట్ల రూపాయల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేసినట్లు తెలిపారు. స్థానికంగా ప్రజల సమస్యల పరిష్కారమే అజెండాగా పని చేశానన్నారు. మును ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహిం చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల సరళిని పరిశీలన చేసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):** ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. గురువారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఆలేరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహణను రెవెన్యూ అదనపు కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది



హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మెడికల్ సిబ్బంది ఎక్కువ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి నర్సరీలో ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని జనంపల్లి నర్సరీ యందు నర్సరీల నిర్వహణ పై అందరూ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వన సేవకులకి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నర్సరీ మొక్కలకు నీరు పెట్టడం, నర్సరీలలో కలుపు తొలగింపు, నారుమడి, ప్రైమరీ బెడ్ ఏర్పాటు, చేసుకుంటా అదేవిధంగా జీవామృతం తయారు చేయుట, తదితర అంశములపై స్థానిక ఎంపీడీవో భూక్య యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు



ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాజ్యానాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీఓ రావుఫ్, ఏపీవో వెంకన్న, అందరూ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం

**గండిపేట్, మార్చి 06(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వాహనదారులు తప్పకుండా నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సూచించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో యూనిఫామ్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, వాహనం నెంబర్లు నాలుగు వైపులా ఉండడం, సరైన వాహన పత్రాలు, బస్టాప్లలో ఆటోలు ఆగకుండా చర్యలు వంటి అంశాలపై దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడిపించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారు ఎంతటి వారైనా చటపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ప్రజల సహకరించాలని కోరారు.

# ప్రేమించిన యువతి ఇంటిముందు యువకుడు ఆత్మహత్యాయత్నం

**గండిపేట్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** ప్రేమించిన యువతి ఇంటి ముందు ఆ ప్రేమికుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ సంఘటన మైలార్దేవ్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్ లింగంపల్లికి చెందిన సోను(21) డిగ్రీ స్టూడెంట్, లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ బృందావనం కాలనీకి చెందిన అంబికా (21) ఎల్.ఎల్.బి స్టూడెంట్. ఇద్దరు గత మూడు సంవత్సరాల నుంచి ప్రేమించు కుంటున్నారు. ప్రియురాలు ప్రియుడ్ని కాదనడంతో మనస్థాపం చెందిన ప్రియుడు గురువారం ప్రియురాలు ఇంటి ముందు ఉన్న మొదటి అంతస్తుపై ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్ చేశాడు.



అనంతరం ఫ్లోర్ క్లీనర్ తాగాడు. స్థానికులు గమనించి డయల్ 100 కు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన అక్కడ చేరుకున్న సిబ్బంది యువకుడ్ని మొదటి అంతస్తుపై నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు 108 కు ఫోన్ చేయడంతో అంబులెన్స్ లో అతనికి ప్రథమ చికిత్స చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్,మార్చి 06(వార్త వేదిక సూర్య):** యువత స్వయం ఉపాధి వైపు చొరవ చూపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని



మహిళాదేవపల్లి డివిజన్ కాటేదాన్‌లో శ్రీ సాయి మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ నూతన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై షాప్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో



యువత స్వయం ఉపాధి కోసం చొరవ చూపాలన్నారు. సొంత కాళ్లపై నిలబడాలని సంకల్పం మనలను విజయతీరాలను దాటిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ధనంజయ్ ప్రేమ్ గౌడ్, బాస శ్రీనివాస్ నేత, కాశి గారి యాదగిరి నేత, లక్ష్మారెడ్డి, బోనకుర్తి రాము నేత, యంజాల శేఖర్ నేత, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, సాయి తేజ నేత,సాయి నేత, స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఎమ్మెల్యే సామేల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిలను
# విమర్శిస్తే సహించం..

**- యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్**



**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
ప్రతి నిత్యం ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే మందుల సామెల్ , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి పై మతిస్థిమితం కోల్పోయి చేస్తున్న దుష్ప్రచారం ఇకనైనా మానుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ అన్నారు.

గురువారం నాడు విలేకరుల మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో52 వేలు ఓట్లు ,పార్లమెంట్ ఎన్నికల్లో 75 వేల ఓట్లతోను టిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి రెండు ఎన్నికల్లో సుమారు లక్షన్నర ఓట్ల తేడాతో తుంగతుర్తి ప్రజలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఓటు వేసి గెలిపిస్తే టిఆర్ఎస్ నాయకులు ఎక్కడో చాట్ మాటున కూర్చొని పేపర్లో కనిపించుట కొరకు చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు మీ పాలనలో ఇసుక మాఫియా, కబ్జాల మాఫియా, హత్య రాజకీయాలకు పెట్టింది పేరుగా మీరు తయారు చేస్తే, నాడు మీ పాలనలో బిక్కేరులో మీరు ఇసుక పారిస్తే నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ప్రత్యేక చోరువతో మండుటెండల్లో బిక్కేరు వాగు మీద గోదారమ్మ పారుతుందన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలలో ఎంతోకాలంగా ఎదురుచూసిన తిరుమలగిరి విద్యార్థులకు జూనియర్ కళాశాల మంజూరు అయిందని, మోత్కూరు లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు.మోత్కూరులో బస్సు డిపో డిగ్రీ కళాశాల 30 పడకల హాస్పిటల్ ఎమ్మెల్యే గ(ప్ర)త్యేక చొరవతో చేస్తున్నారని, మీ 10 ఏళ్ల పాలనలో చేసిన దరిద్రాలన్నీ కాంగ్రెస్ పార్టీ పాలనకు చుట్టుకున్నాయని అవి అంత తొందరగా వదలాలంటే ముందు క్షేత్రస్థాయిలో మీ పార్టీ తూడ్చుక పెట్టుకోవడమే శరణ్యమని అన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాల మీద బోగాలనుభవించి మీరు ఏ ఒక్కరిని పట్టించుకోకపోవడం వల్లే ఉద్యమకారుడు మందుల సామెల్ గారిని కాంగ్రెస్ పార్టీ ఆదరించి తుంగతుర్తి ప్రజలు పోల్లు పోల్లు అనే నినాదమే మీ రాక్షస పాలను అంతం చేసిందని ఈ నినాదమే పక్క దేశాల్లో కూడా తెలుగు వారు నోటి వెంట ఊత పదముల మారిందని ఆ ఘనత మందుల సామెల్ కే దక్కుతుందని అన్నారు.






## నూతన దంపతులను ఆశీర్వదించిన సామేల్

**మోత్కూరు,మార్చి 06(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన బుషిపాక లావణ్య- సైదులు గారి కుమార్తె శ్రావణి- మనోజ్ ల వివాహం ఆత్మకూరు (ఎం) మండలం ఖపురాయపల్లి గ్రామంలో శుభం గార్డెన్ జరిగింది. ఈ వివాహానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ గుబ్బం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు రామనర్సయ్య ఉన్నారు.

## పాల రైతుల సమస్యలపై మార్చి 11న
# కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకఅశోక్ రెడ్డి**



**రామన్నపేట,మార్చి 06(వార్త వేదిక సూర్య):**
మదర్ డైరీ, విజయ డైరీ లో పెండింగ్ ఉన్న రూ.85కోట్ల పాల బిల్లులను వెంటనే విడుదల చేసి మదర్ డైరీ ఆస్తులను కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్చి 11న కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నా కరపత్రాలను స్థానిక రామన్నపేట సిపిఎం కార్యాలయం ముందు ఆవిష్కరించి మాట్లాడారు. మదర్ డైరీ పరిధిలోని రైతులకు ఆరు బిల్లులు సుమారు 25 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండగా 34 కోట్ల రూపాయలు అప్పుల్లో కూరుకుపోయి ఉందని అన్నారు. నష్టాలను గట్టెక్కించాలంటే సంస్థ ఆస్తులను విక్రయించాలని మదర్ డైరీ పాలకవర్గం ప్రయత్నించడం సరికాదని అన్నారు. విజయ డైరీ పరిధిలో రైతులకు మూడు బిల్లులు సుమారు 60 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నవి. ఈ రెండు డైరీల పరిధిలో 85 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు ఉన్నాయని వెంటనే చెల్లించి పాల రైతులను ఆదుకోవాలని అన్నారు.డైరీ సంస్థల ఆస్తులు అమ్మకుండా అధికారులు, ప్రభుత్వ యంతంగం చొరవ చూపి గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాండ్స్ ను విడుదల చేసి పాల ఉత్పత్తిదారులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడం విదేశాల నుండి పాలను,పాలపొడిని దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు నష్టపోతున్నారని అన్నారు.దిగుమతుల మీద సుంకాలు పెంచి విదేశాల నుండి దిగుమతయ్యే పాల ఉత్పత్తులను ఆపాలని దేశీయ పాల రైతులకు ప్రోత్సాహం కల్పించి పాడి పరిశ్రమ అభివృద్ధి చేయాలి.

రైతులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్చి 11న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రాజకీయాలకతీతంగా రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిన ఆనంద్, పులిబిక్షం,బల్గూరి అంజయ్య బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, బండ జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్,బూడిద బిక్షం,కొంగరి నరసింహ,గోగు లింగస్వామి,సాగర్ల శేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక నీటి శుద్ధి కేంద్రం ప్రారంభోత్సవం

**మోత్కూరు,మార్చి 06(వార్త వేదిక సూర్య):**
మంచినీటిని త్రాగి ఆరోగ్యవంతంగా ఉండాలని మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు అడ్డగూడూరు మండలం చౌళ్ల రామరం గ్రామంలో కమ్యూనిటి డెవలప్ మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు



చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతంలో జిల్లా అంతటా కలుషిత న్వేరి వలన కాళ్ళు, కీళ్ల నొప్పులతో పాటు తరచు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక నీటి శుద్ధి కేంద్రం ధ్వారా ప్రతిరోజు శుద్ధి చేసి అతి తక్కువ ధరకే 24 గంటలు ప్రజలందరికీ అందిస్తుందని .ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్ మెంట్ ఫౌండేషన్ ప్రతిగినిధులు బాకి శ్రీనివాస్, చెవిటి శ్రీను, నాగరాజు, పొగుల నర్సిరెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, తోట సుజాత , జ్యోతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుపై
# మోత్కూరులో విజయోత్సవ సంబరాలు

**మోత్కూరు మార్చి 06 (వార్త వేదిక సూర్య):**
కరీంనగర్, మెదక్' నిజామాబాద్' ,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ , పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బా.జ.పా. ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా మోత్కూరులో అంబేద్కర్ చౌరస్తాలో వద్ద బా.జ.పా.పట్టణ కమిటి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బా.జ.పా. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, సీనియర్ నాయకులు కొణతం నాగార్జున రెడ్డి ,గౌరు శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం , ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఉపాధ్యాయులు, మేధావులు భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందుకు ఈ ఎన్నికల ఫలితాలే





నిదర్శనమని .. .రాబోయే రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య పట్టణ నాయకులు చేకూరి మల్లేశం ,కందుకూరి ప్రకాష్ ,మోత్కూరు బ్రహ్మచారి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, జినుకల దశరథ, మధు, సోమేశ్వరి పోల్కం శివ, ఏషాబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని
# మీనాక్షి నటరాజన్‌కు వినతి

**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
ఈ నెల 20 న ఎమ్మెల్యే కోటాలో నియమించే ఎమ్మెల్సీలలో తనకు అవకాశం కల్పించాలని పి.సి.సి.అధికార ప్రతినిధిఅన్నెపర్తి జ్ఞానసుందర్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానసుందర్ మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ( ఎన్. ఎస్.యు.ఐ, నుంచి) నేడు పి.సి.సి అధికార ప్రతినిధి దాకా 43 ఏళ్ళు నుంచి నిర్విరామంగా పార్టీ కార్యక్రమాలలో భాగస్వాములైనని చెప్పారు. నాలుగు దశాబ్దాలు పైగా తాను



చేస్తున్న సేవలను పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించి నట్లు జ్ఞాన సుందర్ తెలిపారు.



# పద్మశాలీల మహాసభను విజయవంతం చేయండి

**భూదాన్‌పోచంపల్లి,మార్చి06(వార్త వేదిక సూర్య):**
హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈనెల 9న నిర్వహించే 17వ అఖిలభారత పద్మశాలి సంగం, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ మహాసభల ను విజయవంతం చేయాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తడక రమేష్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం వద్ద పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహా సభకు పద్మశాలి కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. పద్మశాలీల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ మహా సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, పద్మశాలి మహా జన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, చేనేత నాయకులు రాపోలు శ్రీనివాస్, భోగ నరసింహ, అంకం మురళి, అంకం పాండు, మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మ, కుడికాల బలరాం, గుండు పాండు, గంజి అంజయ్య, ముసునూరు యాదగిరి, కటకం శ్యాంసుందర్, వేషాల మురళి, మంగళపల్లి రమేష్ రుద్ర సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన నల్ల రవి కుటుంబానికి శ్రీ రామలింగేశ్వర ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన 33,600 రూ..లు మృతుని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ ట్రాక్టర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కష్ట కాలంలో ఉన్నా కుటుంబానికి అండగా నిలబడడమే మానవత్వమని అన్నారు. రవి కుటుంబం త్రీవ ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఆ కుటుంబానికి తాము బాసటగా కొంత ఆర్థిక సాయం చేసి నిలబడటం సంతృప్తి కల్గించిదన్నారు. నల్ల రవి గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈనెల 5న మరణించారని.. ఆయన కుటుంబం ఆర్థిక సమస్యలతో త్రీవ ఇబ్బందులు పడుతుందని స్థానికులు, దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి మరింత సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు పురువుల మల్లయ్య, డి.సి.సి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, అవిశెట్టి స్వామి, నల్ల ప్రభాకర్, జంగ శ్రీను, పంగ రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.


పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183




## ఇంటర్మీడియట్ పరీక్షలను 9 మంది గైర్హాజరు



**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ప్రశాంతంగా ముగిసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 375 మంది విద్యార్థులకు గాను 280 తెలుగులో 9 మంది సంస్కృతిలో 77 మంది ఒకేషనల్ పరీక్షలు వ్రాసి నట్లు చీఫ్ సూపరిండెంట్ జి.పరుషరాములు గురువారం నాడు విలేకరులకు తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలలో 9 మంది గైర్హాజరయ్యారైనట్లు చెప్పారు. ఈ పరీక్షలను ఫ్లయింగ్ స్కాడ్ అధికారి హరి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..

## డిసిసిబి ఛైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటేశ్వర్లు



**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో డి.సి.సి.బి. ఛైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని మోత్కూరు సింగిల్ విండో ఛైర్మెన్ పేలాపూడి వెంకటేశ్వర్లు గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ కొత్త పంట రుణాలను మార్చి 2025 లోగా అప్పు ఇచ్చుటకు, మార్ట్రిగేజ్ లోన్స్, పెండింగ్ ఫైల్స్‌కు సంభందించిన అప్పులు మంజూరు చేయాలని డి.సి.సి.బి.ఛైర్మెన్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

## నల్ల రవి మృతదేహానికి నివాళి



**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన నల్ల రవి (38) అనారోగ్యంతో బుధవారం రాత్రి అకాల మృతి చెందారు.ఆయన అకాల మృతి పట్ల స్థానిక చిరు వ్యాపారుల సంఘం నాయకులు గురువారం నాడు రవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో చిరు వ్యాపారుల సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, అజ్మీరా వెంకన్న ,మహ్మద్ ఖలీల్, అరిఫ్, కోమటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీల గెలుపుపై బా.జ.పా. మండల కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు

**మోత్కూరు, మార్చి 06(వార్త వేదిక సూర్య):** కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ లలో మల్క కొమురయ్య అంజిరెడ్డి విజయం పై బా.జ.పా. మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అనాజీపురం చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి



విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో విజయకేతనం ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, నోముల వెంకన్న కమ్మగాని సైదులు, నర్సింగ్ మహేష్ ,సాయి ,శ్రీధర్ రెడ్డి ముక్కముల గణేష్, శ్యామల నరేష్, సిరిగల రాహుల్ చంద్ర ముక్కాముల మత్స్యగిరి కందిగట్ల అజయ్, ముక్కాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామేల్‌పై అవాకులు చెవాకులు పేలితే సహించం

### సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేశ్వర్లు

**మోత్కూరు, మార్చి 6 (వార్త వేదిక సూర్య):** ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కి పాటు పడుతున్నా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పై అవాకులు , చెవాకులు పేలితే సహించే పరిస్థితి లేదని సింగిల్ విండో ఛైర్మన్ పేలాపూడి వెంకటేశ్వర్లు, హెచ్చరించారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్.పాలనలో నియోజకవర్గంలో ఇసుక దోపిడీ, భూ కబ్జాలు తప్పా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.నిత్యం ప్రజా సమస్యల పరిష్కరినికై కృషి చేస్తున్నారని దానిని జీర్ణించుకోలేక బి.ఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు మానుకొని అభివృద్ధి పనులకు సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గుజ్జం కవిత, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, నాయకులు బద్ధం నాగార్జున రెడ్డి , ఎస్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### కళ్యాణానికి హాజరైన ప్రముఖ సినీ నటి కుమారి అంజలి

**భూదాన్ పోచంపల్లి,మార్చి 06(వార్త వేదిక సూర్య):** మండలంలోని కనుముకు ల గ్రామంలో పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం ఘనంగా జరిగింది.

ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ప్రముఖ సినీ నటి కుమారి అంజలి (సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా), కళ్యాణ్ మహోత్సవానికి హాజరయ్యారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు . భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు.

కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు . ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి , కోట అభిలాష్ రెడ్డి శ్రీజ రెడ్డి, కోట సత్తిరెడ్డి , గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి, భూపాల్ రెడ్డి, ఐలయ్య, భోగ చంద్రశేఖర్ , ఇస్తారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలి

### రాజపేట మండలం, బొందుగుల పాఠశాల సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):** రాజాపేట మండలం బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రీఫైనల్ పరీక్షలు ఎలా రాస్తున్నారని పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయునితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని సూచించారు.










# యాదాద్రి బ్రహ్మోత్సవాలలో అంగరంగ వైభవంగా స్వామి ఊరేగింపు ఘట్టం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):** యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవంలో భాగంగా గురువారం ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం 09:00 గంటల స్వామి వారిని గోవర్ధనగిరిధారి అలంకార శేవలో అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు,



యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధి కారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్య ఆరాధనల అనంతరము రాత్రి 07:00 గంటలకి శ్రీస్వామి వారిని సింహ వాహన శేవ లో అలంకరించి తిరు వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప





ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ స్వామి వారు సింహవాహనారూఢుడై భక్తులకు దర్శనమైనారు. నృసింహాకృతి కలిగిన స్వామి మృగరాజైన సింహముపై ఊరేగుట ఎంతో ప్రత్యేకమై ఉన్నది. మృగాణాం చ మృగేంద్రోహం అని భగవత్ వచనం కార్యదీక్షకు, బుద్ధికుశలతకు, పరాక్రమానికి, ధైర్యానికి, గాంభీర్యానికి, శత్రు సంహారానికి ప్రతీక సింహము. భక్తుడు సింహము వంటి బలపరాక్రమాలు కలిగి ఉంటే భగవంతుడు వానిపై రక్షకుడిగా ఉండి అనుగ్రహిస్తాడని ఆర్యోక్తి. ఎన్నో విశిష్ట గుణములు కలిగిన సింహవాహనారూఢుడైన శ్రీ స్వామి వారిని దర్శించిన దుష్టశక్తుల భయము తొలగి స్వామి అనుగ్రహం కలుగునని శాస్త్రోక్తం. సాయంత్రం బ్రహ్మోత్సవంలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం 6:00గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (టి.టి.డి. ఆస్థాన విద్వాంసులు) వారిచే అన్నమాచార్య సంకీర్తన విభావరి నిర్వహించారు.





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘము నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంపటి నరసింహ

నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 06(వార్త వేదిక సూర్య):

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంపటి నరసింహ నిమితుల య్యారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నల్లగొండ పట్టణ కేంద్రానికి చెందిన వెంపటి నరసింహను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ, గురువారం నియామక పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా వెంపటి నరసింగా మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం, బీసీల రిజర్వేషన్ల కోసం బీసీలకు దక్కే వరకు పోరాటం చేస్తానని అన్నారు.ఉపాధ్యక్షా పదవి కోసం సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త లింగస్వామి యాదవ్ కి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ కి ,జిల్లా అధ్యక్షులు చిలకరాజు సతీష్ కుమార్ కి, ప్రధాన కార్యదర్శి కల్లూరి సత్యనారాయణ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):
ఇంటర్ పరీక్షల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ తో కలిసి ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ప్రగతి జూనియర్ కళాశాలకు




కేటాయించిన విద్యార్థులు, గురువారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ తో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఇంటర్ విద్యా శాఖ అధికారులు,చీఫ్ సూపరింటిండెంట్లు,డిపార్టుమెంటల్ అధికారులతో కోరారు.

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


దేవరకొండ, మార్చి 6,(వార్తా వేదిక సూర్య):
చింతపల్లి మండలంలోని ఈరతి వెంకటమ్మ - యాదయ్య గార్ల కుమారుడు శివ యాదవ్ - నాగలక్ష్మీ గార్ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం నాడు %ఎ% నగర్ మాల్ శ్రీపురం సుమతి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో



పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ , మాజీ జడ్పీటీసీ హరి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు కోసం ఎంజి యూనివర్సిటీనీ సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

నల్గొండ జిల్లా బ్యూరో, మార్చి 6.(వార్త వేదిక సూర్య):
నీట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్లు గురువారం నల్గొండ సమీపంలో ఉన్న మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నీట్ పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ సంస్థల లోనే ఏర్పాటు చేయాలని

ఆదేశించినందున ఎంజీ యూనివర్సిటీలో నీట్ సెంటర్ ఏర్పాటుపై గదులను పరిశీలించారు.

అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

## వేసవిలో దేవరకొండ డివిజన్ పరిధిలో ప్రజలు తాగునీటి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 06(వార్త వేదిక సూర్య):
ఈ వేసవిలో దేవరకొండ డివిజన్ పరిధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ కాలనీలలోని చివరి ఇండ్ల వరకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గురువారం ఆమె దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయంలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్తో కలిసి దేవరకొండ డివిజన్ పరిధిలోని మండలాలలో తాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఆర్ అండ్ ఆర్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

దేవరకొండ మున్సిపాలిటీ తో పాటు, అన్ని గ్రామాలలో డిమాండ్ కు సరిపడ తాగునీటిని సరఫరా చేసే విధంగా మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ,విద్యుత్ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ఆయా మండలాల వారిగా తాగు నీటి డిమాండ్, ప్రస్తుతం చేస్తున్న తాగునీటి సరఫరాలను, అలాగే ఎక్కడైనా తాగునీటి సరఫరాకు సరిపడే నీరు లేనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో నియోజకవర్గం పరిధిలో అన్ని చెరువులలో నీరు పుష్కలంగా ఉందని, వచ్చే జూన్ వరకు ఎలాంటి తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులతో కోరారు. ముఖ్యంగా ఏప్రిల్, మే నెలలలో తాగునీటికి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అవసరమైతే అద్దె బోర్ల ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించాలని, అలాగే తాగునీటి సరఫరాకు అవకాశాలు లేని చోట ప్రత్యామ్నాయ మార్గాలకు ప్రణాళిక రూపొందించాలని, ఎట్టి పరిస్థితులలో ప్రజలు తాగు నీటికి ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు .ఎక్కడైనా తాగునీటి వనరులు, లేదా బోర్లకు చిన్నచిన్న మరమ్మతులు ఉన్నట్లయితే వాటిని చేపట్టి పూర్తిచేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రానున్న మూడు నెలల్లో ఎలాంటి సమస్యలు రాకుండా గ్రామాలు, వార్డుల్లో తిరిగి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మల్లేపల్లిలో సంపు నిర్మాణంతో పాటు , ఆయా గ్రామాలలో అవసరమైన చోట బోర్లు లీజుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు.గత వేసవిలో ఆర్ డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ , పంచాయతీరాజ్ అధికారులందరూ బాగా పనిచేసి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారని ,ఈ సంవత్సరం సైతం అలాగే కృషి చేయాలని కోరారు.

కొన్ని గ్రామాలలో తాగునీటి ఫ్లో వ్వాల్వును తొలగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,దీనివల్ల తాగునీరు వృధా అవుతుందని, దీనిపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఒకవేళ



ఎవరైనా బలవంతంగా వాల్వులు తీసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్న హెచ్చరికను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్పై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైట్ క్లియర్ గా ఉన్నచోట తక్షణమే ఫోటోలను తీసి పంపించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు వస్తే తమ దృష్టికి %ం% చేసి సంబంధిత శాసనసభ్యుల ద్వారా ప్రారంభించాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, మొదటి ప్రాధాన్యతలో పూర్తిగా ఇల్లు లేని వారికి, గుడిసెలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, జనవరి 26 న మంజూరు చేసిన జాబితాలు మరోసారి పూర్తి జాగ్రత్తగా పరిశీలించి అర్హులకు మాత్రమే ఇల్లు వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో అనర్హులు రాకూడదని తెలిపారు. మొదటి ప్రాధాన్యత తర్వాత ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇస్తుందని తెలిపారు . ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత పూర్తిగా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులదేనని ఆయన అన్నారు.

భూసేకరణ సమీక్ష సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నక్కలగండి కింద నక్కలగండి తండాలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వలేదని, దీనిపై మరోసారి విచారణ జరిపించి వారికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తో కోరగా, ఈ విషయంపై ప్రభుత్వ నిబంధనలను మరోసారి పరిశీలించి 10 రోజుల్లో విచారించి తగు చర్య తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పెండ్లి పాకల ప్రాజెక్టు కింద నాలుగు గ్రామాలలో ముంపు సందర్భంగా సర్వే సమయంలో నిర్మాణాలకు సంబంధించిన విలువను సరిగా చేయలేదని, అందువల్ల న్యాయపరంగా ఆ గ్రామాలలో ఇండ్లు నష్టపోయిన వారికి పరిహారం వచ్చేలా చూడాలని కలెక్టర్తో ఎం ఎల్ ఏ కోరారు.

గుడి తండా, కారోబార్ తాండ తదితర గ్రామాలలో భూసేకరణ సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు.

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ ,ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్,విద్యుత్, అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల జీవోలు సవరించి 26 వేల వేతనం నిర్ణయించాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు జీవోలు సవరించి గెజిట్ విడుదల చేసి 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ఏవో మోతిలాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులకు వర్తించే షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లోని కనీస వేతనాల జీవోలు 2012 నుండి పెండింగ్ లో ఉన్నాయని వాటిని సవరించాలని ఎన్నో పోరాటాలు చేస్తే ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వేతనాలు తగ్గిస్తూ గెజిట్ విడుదల చేసిందని విమర్శించారు. పెట్టుబడుదారుల లాభాల కోసం వాళ్లకు అడుగులకు మడుగులొత్తడమే ప్రజాపాలన పద్ధతి అని ప్రశ్నించారు.

కనీస వేతనాల సలహా మండలి లో కేంద్ర కార్మిక సంఘమైన సిఐటి యు కి ప్రాతినిధ్యం లేకుండా చేయడం అంటే కార్మికుల



తరఫున పోరాటాలను అడ్డుకోవడమేనని అన్నారు.2014 సంవత్సరం నాటికంటే తక్కువ వేతనాలు నిర్ణయిస్తూ రేవంత్ సర్కార్ జీవోలు ఇవ్వడం కార్మికుల పొట్ట కొట్టడమేనని విమర్శించారు పెరుగుతున్న ధరల నేపథ్యంలో కార్మికుల కనీస వేతనాలు లేక తీవ్రమైన దుర్భర పరిస్థితుల్ని కార్మిక వర్గం ఎదురుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలు సవరించి 26 వేలు బేసిగ్గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు,బొంగర్ల మల్లయ్య, నోముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనగల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ ప్రారంభం

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):
కనగల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ ఏర్పాటు వల్ల కనగల్ తో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

గురువారం ఆమె కనగల్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త శాఖను ప్రారంభించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కనగల్ మండల శాఖ నల్గొండ జిల్లాలో 25వది అని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఆర్. సత్యనారాయణ తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర రావు మాట్లాడుతూ కనగల్ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు తమ బ్యాంకింగ్ సేవలు అందజేయడానికి అత్యాధునిక సౌకర్యాలతో ఈ శాఖను ఏర్పాటు చేశామని తెలియజేశారు. ద

ఏటీఎం. మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలతో పాటు ఖాతాదారులు ఎస్ టి పి . ద్వారా లోన్లు



పొందడం వంటి అనేక సౌకర్యాల్ని తమ బ్యాంకు కలుగజేస్తోందని మండలంలో ప్రతి ఖాతాదారులు ఈ ఆధునిక సౌకర్యాలను తమ బ్యాంకు కలగజేస్తోందని ఈ సౌకర్యాలు అన్ని మండలంలోని ఈ ఖాతాదారుడు అందుకునేలా చేయటమే తమ లక్ష్యం అని అన్నారు. ఎం ఎస్ ఎం ఈ ,రుణాలు వీటితో పాటుగా రైస్ మిల్లు, దాల్ మిల్లు వంటి పరిశ్రమల రుణాలు కూడా అవసరమైన ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు నుంచి తీసుకోవాలని కోరారు. బ్యాంకింగ్



కరస్పాండెంట్ల ద్వారా తమ సేవలను మండలంలోని మారుమూల ప్రాంతాలకు అందజేసేలా తాము ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏ మురళీకృష్ణ, చీఫ్ మేనేజర్స్ రాజేశ్వరి, రాజేష్, రఘురాం, బిఆర్ ఎం కోటేశ్వరరావు, నూతన బ్రాంచ్ శాఖ మేనేజర్ శ్రీ మోహన్ ఎల్డిఎం శ్రామిక్ కనగల్ తహసిల్దార్ పద్మ పాల్గొన్నారు.

## న్యాయవాదుల ఎమ్మెల్సీని ప్రకటించాలి

**న్యాయవాదులకు ప్రత్యేకరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి**

**బడ్జెట్లో న్యాయవాదులకు నిధులు కేటాయించాలి.**

**ఏ ఏ ఎల్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 6(వార్త వేదిక సూర్య):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుచేసి, న్యాయవాదులకు ఎమ్మెల్సీ ని ప్రకటించాలని ఇండియన్స్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ గాని ప్రభాకర్ కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం ఐఏఎల్ జిల్లా కౌన్సిల్ సమావేశం గట్ల నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హైకోర్టు, జిల్లా కోర్టు, ఇతర కోర్టులలో మౌలిక సదుపాయాలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చేయాలని, బడ్జెట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జ్యుడీషియల్ అకాడమీ తరహాలో అడ్వకేట్ శిక్షణ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణలో ఇండియన్స్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ నిలబడుతుందని త్వరలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సబ్జెక్టు పై సెమినార్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఐఏఎల్ ను న్యాయవాదులు బలోపేతం చేసి తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని



అన్నారు. కార్యక్రమంలో ఇండియన్స్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పండ్ల రాములు, జిల్లా గౌరవాధ్యక్షుడు నాతిసవీంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ గాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి, న్యాయవాదులు తలమళ్ల హస్సేన్, గూడూరి శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, రేగట్టె లింగయ్య, వెంకటరెడ్డి, ఒర్సు రాజు, బానోత్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## నేడు గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌పై అవగాహన సదస్సు

**చౌటుప్పల్, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఇండస్ట్రియలిస్ట్స్ ఫెడరేషన్ (టీఫ్) ప్రెసిడెంట్ కొండవీటి సుధీర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సును మధ్యాహ్నం 2:30 గంటలకు పరిశ్రమల శాఖ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి మల్సూర్ తదితర అధికారులు, యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు పాల్గొంటారని సుధీర్ రెడ్డి తెలిపారు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ
### - మిఠాయిల పంపిణీ

**చౌటుప్పల్, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలలో ఒక స్థానంను, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ను భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం చౌటుప్పల్ పట్టణంలో బిజెపి నాయకులు



విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలలో రెండు స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కైరం కొండ అశోక్, కడారి కల్పన ఐలయ్య, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, సప్పిడి లింగారెడ్డి, వనం ధనంజయ, తేలుకుంట్ల శ్రీధర్, బాతరాజు లింగస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే సర్వీస్ రోడ్‌లో అసంపూర్తిగా ఉన్న డ్రైన్ పనులను పూర్తి చేయాలి

**చౌటుప్పల్,మార్చి 06(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో వ్యవసాయ మార్కెయాడ్ గేట్ ముందు అసంపూర్తిగా ఉన్న డ్రైన్ ను, అందులో నుండి పారుతున్న దుర్గంధంతో కూడిన మురికి నీరును గురువారం బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలతో పాటు వాహనదారులకు, పాదచారులకు దుర్గంధ వాసన రావడంతో పాటు దోమలు




విపరీతంగా ఉత్పత్తి చెందుతున్నాయని, డ్రయిన్ నిర్మాణం పనులు నత్త నడక నడుస్తున్న పట్టించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు లేరని, మున్సిపల్ కమిషనర్ కు అనేకసార్లు విన్నపించుకున్న ఉపయోగం లేదన్నారు.
త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కడారి కల్పన, కైరం కొండ అశోక్, బత్తుల జంగయ్య గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడారి ఐలయ్య, తేలుకుంట్ల శ్రీధర్, వనం ధనంజయ, సప్పిడి లింగారెడ్డి, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మెంబర్‌గా బానుక నర్మాద మల్లికార్జున్ నియామకం

**సికింద్రాబాద్, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మెంబర్ గా బానుక నర్మాద మల్లికార్జున్ ను నియమించిన సందర్భంగా గురువారం ఆమెను వారి నివాసంలో స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కొంతం దీపిక నరేష్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలవతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా



గురువారం ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితేందర్ గుప్తా, ప్రశాంత్ జైన్, స్థానిక బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.








# నల్లగొండ జిల్లా లో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ప్రారంభోత్సవం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.మరియు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ నేడు నల్లగొండ జిల్లా లో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్"ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ముఖ్య అతిథులుగా హాజరై, వాహనాన్ని ప్రారంభించారు.

ఈ వాహనం ప్రారంభించే ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు ఆహార భద్రతపై అవగాహన కల్పించడం, ఆహారంలో కల్తీని గుర్తించే విధా నాలను ప్రజలకు అందించడం, అలాగే క్వాలిటీ ఫుడ్ వినియోగంపై ప్రజలను చైతన్యవంతులను చేయడం.

**ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ముఖ్య ఉద్దేశాలు:**

**1.ఆహార నాణ్యత తనిఖీ:** రహదారి పక్కన ఉన్న చిన్న వ్యాపారస్తులు, హోటళ్లలో అమ్ముతున్న ఆహార నాణ్యతను పరిశీలించడం.

**2..కల్తీ ఆహారాన్ని గుర్తించడం:** ప్రాథమిక స్థాయిలో ఆహార పదార్థాలలో కల్తీ ఉందో లేదో పరీక్షలు నిర్వహించడం.

**3. సాధారణ ప్రజలకు అవగాహన:** వినియోగదారులకు ఫుడ్ సేఫ్టీపై అవగాహన కల్పించడం, కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించడం.

**4..వ్యాపారులకు మార్గదర్శకాలు:** హోటల్ యజమానులు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార ఉత్పత్తి చేసే వారు పాటించాల్సిన నిబంధనలను తెలియజేయడం ముఖ్య ఉద్దేశం..




ఈ వాహనం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఆహార భద్రత పై అవగాహన కల్పిస్తుంది. జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, "నల్లగొండ జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి, కల్తీ రహిత ఆహారం అందుబాటులో ఉండేందుకు ఈ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.

అలాగే జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ వి.జ్యోతిర్మయి తెలంగాణ ఫుడ్ సేఫ్టీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్,తెలంగాణ గారి ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని నల్గొండ జిల్లాలో కేటాయించారని, ఈ వాహనం ద్వారా స్థానికంగా తక్షణ పరీక్షలు నిర్వహించి, ఆహార నాణ్యతను నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని, సురక్షితమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించడానికి, మరియు వారిలో ఆహార కల్తీల పట్ల అవగాహన చైతన్యం కల్పించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. డాక్టర్‌లు మరియు సిబ్బంది సమయానికి రావాలని సూచించారు. అక్కడ కల్పిస్తున్న వసతుల



విషయం అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలు శుభ్రగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లొద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స ఉన్నదని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కమలమ్మ అనే ప్రెగ్నెంట్ ఉమెన్ ని రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా




ఆసుపత్రి కి పంపిస్తే అక్కడ సిబ్బంది వచ్చిన పేషంట్స్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
కట్ట జంగమ్మ - కట్ట జంగయ్య ముదిరాజ్ గార్ల కుమార్తె రితిక- ప్రవీణ్ గార్ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం నాడు చింతపల్లి మండల పరిధిలో మదనాపురం సిద్దాల దశరథ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ , మాజీ జడ్పీటీసీ హరి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్,నాయకులు కట్ట నారయ్య,కట్ట శ్రీకాంత్ ,ప్రజా ప్రతినిధులు, వివిధ



అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్
రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి
పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సోల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కెట్‌పల్లి,మార్చి 06(వార్త వేదిక సూర్య):** నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన సోమనబోయిన లింగయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు. కట్టంగూర్ మండలం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన మేడబోయిన మల్లేష్ కుమారై వివాహానికి హాజరైయారు. నకిరేకల్ పట్టణానికి చెందిన నకిరేకంటి సైదులు కుమారుడి వివాహానికి హాజరైయారు..నకిరేకల్ మండలం నోముల గ్రామానికి గర్శకోటి శ్రీను కుమారుడి వివాహానికి హాజరైయారు..నకిరేకల్ పట్టణానికి చెందిన బ్రహ్మదేవర రాజశేఖర్ కుమారై వివాహానికి హాజరైయారు...నకిరేకల్ పట్టణానికి చెందిన వంటేపాక కాటమయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు..

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 06(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు పిఏ పల్లి మాజీ వైస్ ఎంపీపీ కేతావత్ శశికళ - గాసిరాం నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,ఇంటి యజమాని గాసిరాం నాయక్



కి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర సత్యం రెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, మార్చి 06(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య పంక్షన్‌హాల్‌లో జరిగిన వింజమూరు గ్రామానికి చెందిన యాచారం ఆంజనేయులు



- అనురాధ ల వివాహ కార్యక్రమంలో బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి వి ఎన్ రెడ్డి, దండేకర్ ప్రసాద్,వేముల రాజు,బొడ్డుపల్లీ కృష్ణ, అరెకంటి మురళీ,విజయ్, హరిదాసు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పూజా కార్యక్రమాలతో "మూకుతి అమ్మన్ 2"

నయనతార లీడ్ రోల్‌లో సుందర్ సి దర్శకత్వంలో తమిళ చిత్ర పరిశ్రమలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలలో ఒకటైన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి బిగ్గెస్ట్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌లలో ఒకటైన 'మూకుతి అమ్మన్ 2'ను నిర్మిస్తోంది. అవ్ని సినిమాక్స్ (పి) లిమిటెడ్, రౌడీ పిక్చర్స్ సహ నిర్మాతలుగా వున్నాయి. ఈ చిత్రం (మార్చి 6) రూ1 కోటి విలువైన అద్భుతమైన సెట్ వర్క్‌తో గ్రాండ్ పూజా వేడుకతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు, సిబ్బందితో పాటు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సునీల్ నారంగ్, జగదీష్, సి కళ్యాణ్ పాల్గొన్నారు. మూకుతి అమ్మన్ పార్ట్ 1 భారీ విజయాన్ని సాధించింది, తెలుగు డబ్బింగ్ వెర్షన్ అమ్మోరు తల్లికి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ లభించింది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ డాక్టర్ ఇషారి కె గణేష్ ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి మూకుతి అమ్మన్ 2ను భారీ స్థాయిలో విజువల్ వండర్ గా నిర్మిస్తున్నారు. ఈ స్టాండ్ ఎలోన్ మూవీ 'కింగ్ ఆఫ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్' - సుందర్ సి మిడాస్-టచ్‌తో ఫ్రాంచైజీని కలిగి ఉంటుంది. ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.



## జాన్వీ కపూర్ పుట్టిన రోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్

అందాల తార జాన్వీ కపూర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్.సి. 16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. నేడు (మార్చి 6) జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్.సి. 16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ వచ్చినప్పుడు అందరూ మెస్మరైజ్ అవుతారని టీం అంచనాలు పెంచేసింది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో 'కరుణాడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు.

అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఆర్.సి. 16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

## మార్చి 27న విక్రమ్ వీర ధీర సూరన్ పార్ట్ 2



చియాన్ విక్రమ్ మోఎస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన 'వీర ధీర సూరన్ పార్ట్ 2' ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రీలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు, ఈ చిత్రం మార్చి 27, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు.

తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్.



## 'రాబిన్‌హుడ్' నుంచి కేతిక శర్మ స్పెషల్ సాంగ్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈరోజు, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. "ది హాటెస్ట్ సర్ప్రైజ్ ఆఫ్ ది ఇయర్" గా సిజ్లింగ్ దివా కేతికా శర్మ నటించిన స్పెషల్ సాంగ్ మార్చి 10న విడుదల కానుంది. ఈ ట్రాక్ లో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్ గా కనిపించనుంది. ఇది ప్రేక్షకులను, సంగీత ప్రియులను సర్ ప్రైజ్ చేయబోతోంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కేతిక శర్మ గ్లామరస్ లుక్ ఆకట్టుకుంది. బోల్డ్, స్టన్నింగ్ పెర్ఫామెన్స్ లతో ఆకట్టుకునే కేతిక శర్మ ఈ సాంగ్ లో అదరగొట్టబోతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ బ్యూటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు.

## 'కింగ్‌స్టన్' ఛాలెంజింగ్ ప్రాజెక్ట్

**జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా "కింగ్‌స్టన్'. తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జీ స్టూడియోస్ సంస్థలపై రూపొందింది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్. 'బ్యాచిలర్' తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ సరసన ఆవిడ మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా టాలీవుడ్ మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...**

**హాయ్... దివ్యభారతి గారు! ఎలా ఉన్నారు?**

నేను చాలా బావున్నాను అండీ. "కింగ్‌స్టన్' ' పబ్లిసిటీ కోసం హైదరాబాద్ రావడం సంతోషంగా ఉంది. లాస్ట్ ఇయర్ 'మహారాజా'లో మీరు కనిపించింది కాసేపే అయినా మంచి ఇంపాక్ట్ చూపించారు! థాంక్యూ. ఆ సినిమా తెలుగులోనూ మంచి విజయం సాధించింది. తమిళంలో నా పాత్రకు ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఇక్కడ నుంచి ఎన్నో ప్రశంసలు రావడం సంతోషంగా ఉంది.

**'బ్యాచిలర్'తో జీవీ ప్రకాష్ కుమార్‌తో మీ పెయిర్‌కి మంచి పేరు వచ్చింది. మళ్ళీ ఈ సినిమాతో కాంబినేషన్ రిపీట్ అవుతోంది.**

అవును. 'బ్యాచిలర్' మంచి హిట్. అది తెలుగులో విడుదల చేస్తారని అనుకోలేదు. తెలుగులో రిలీజ్ చేశాక మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇది ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా "కింగ్‌స్టన్' 'లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు.

**"కింగ్‌స్టన్' 'లో యాక్షన్ సీన్లు చేసేటప్పుడు గాయాలు అయ్యాయని జీవీ ప్రకాష్ తెలిపారు. మరి మీకు?**

నాకు ఎటువంటి గాయాలు కాలేదు. మా యాక్షన్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ యాక్షన్ సీన్స్ కోసం కొంత ప్రిపేర్ అయ్యాను.

**సాధారణంగా హీరోయిన్లకు యాక్షన్ సీన్లు చేసే అవకాశం రాదు కదా!**

అవును. చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను.

**"కింగ్‌స్టన్' 'లో మీ క్యారెక్టర్ గురించి చెబుతారా?**

'బ్యాచిలర్'లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... "కింగ్‌స్టన్' 'లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలా సాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**